క్లుప్తంగా

ఎంపీఓగా సుభాష్‌చంద్రబోస్



మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి ఎంపీఓగా సుభాష్‌చంద్రబోస్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎపీఓ వీరస్వామి బదిలీపై కాటారం వెళ్లారు. దీంతో సుభాస్ చేంద్రబోస్ నిజామాబాద్ జిల్లా ఎడపల్లి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఆయనను పంచాయతీ కార్యదర్శులు, ఈ-పంచాయతీ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

పరామర్శ



మొగుళ్లపల్లి: మండలంలోని బద్దంపల్లి గ్రామానికి చెందిన సిదార్థరెడ్డి, బంగాపల్లి గ్రామానికి చెందిన గోనెల శంకర్, మండల కేంద్రానికి చెందిన చిలుకమారి లక్ష్మినర్సమ్మ, ఇస్సిపేట గ్రామానికి చెందిన గాజుల మొగిలిగౌడ్ పలు కారణాలతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేశ్‌యాదవ్, నాయకులు దానబోయిన రాములు, శ్యాంసుందర్ రెడ్డి, రాజుగౌడ్, రవీందర్, కమలాకర్, రాజు, వీరన్న, అనిల్ ఉన్నారు.

టేకుమట్ల మండలం దుబ్యాలలో..



టేకుమట్ల: మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బీఎస్పీ రాష్ట్ర ఈసీ కమిటీ సభ్యుడు సంగి రవి తండ్రి రత్నం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఆదివారం పరామర్శించారు. రవి, సంపత్ రావు, భిక్షపతిగౌడ్, తదితరులు ఉన్నారు.

టీవీ బహూకరణ

ములుగు రూరల్: మండలంలోని అబ్బాపూర్ ప్రాథమిక పాఠశాలకు హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన శ్రీకాంత్-మాధవి దంపతులు రూ.60 వేల విలువ గల టీవీ బహూకరించారు. ఈ సందర్భంగా దాత శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు సర్దార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు టీవీని బహూకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. దాతలను శాలువాలతో సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువతి మృతి

ఏటూరునాగారం: వెంకటాపురం(కె) మండలం వీరభద్రవరం గ్రామానికి చెందిన సోయ మల్లీశ్వరి(21) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మల్లీశ్వరికి తల్లి దండ్రులు లేకపోవడంతో అదే గ్రామంలోని పెద్దమ్మ పెద్దనాన్న వద్ద ఉంటుంది. తరు చూ తెల్లం వరుణ్ అనే యువకుడితో ఫోన్ మాట్లాడుతుందని గుర్తించిన పెద్దమ్మ మందలించింది. దీంతో ఈనెల 23న ఏటూరునాగారం క్రాస్‌రోడ్‌లోని మలుపు వద్ద పురుగుల మందు తాగి పడిపోవడంతో సామాజిక ఆస్పత్రికి తరలించామన్నారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందిందని ఎస్సై తెలిపారు. పెద్దనాన్న చంటిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి..

వాజేడు: మండల పరిధిలోని ప్రగళ్లపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన తాటి బాబూరావు(57) ఆదివారం మృతి చెందాడు. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. వెంకటాపురం(కె) మండలం బర్లగూడెం గ్రామానికి చదిన తాటి బాబూరావు వాజేడు మండల పరిధిలోని మొరుమూరు వద్ద ఉన్న పొలం పనులను చూసుకుని తన ద్విచక్ర వాహనంపై శనివారం రాత్రి సమయంలో ఇంటికి వెళ్తున్నాడు. ప్రగళ్ల పల్లి గ్రామ శివారులో వెంకటాపురం(కె) మండలంలోని ఉప్పేడు వీరాపురం గ్రామానికి చెందిన దుర్గం అప్పారావు ద్విచక్ర వాహనంతో వెనుక నుంచి బలంగా ఢీ కొట్టాడు. దీంతో బాబూరావు కింద పడగా అతని తలకు బలమైన గాయం కావడంతో వెంకటాపురం(కె) వైద్యశాలకు తీసుకెళ్లి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ వైద్యం చేస్తుండగా బాబూరావు మృతి చెందాడు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

గణపురం: కేటీపీపీలో జెండా ఆవిష్కరిస్తున్న సీఈ ప్రకాశ్



భూపాలపల్లి అర్బన్: జాతీయ పతాకానికి వందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కోర్టు సిబ్బంది



మల్హర్: జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై నరేశ్



తాడిచర్ల పీఏసీఎస్ కార్యాలయంలో..



ఘనంగా గణతంత్ర వేడుకలు



భూపాలపల్లి అర్బన్: జెండాకు వందనం చేస్తున్న ఆర్డీఓ రవి



చిట్యాల: జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ హేమ



చిట్యాల: జెండాను ఆవిష్కరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీదేవి



టేకుమట్ల: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..



టేకుమట్ల: పోలీస్‌స్టేషన్‌లో..



కాటారం: పోలీస్ స్టేషన్‌లో గణతంత్ర వేడుకల్లో పోలీసులు, విద్యార్థులు

జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, కాలనీల్లో, చౌరస్తాలల్లో, పలు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

– సాక్షి నెట్‌వర్క్



కాళేశ్వరం: దేవస్థానం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఈఓ మారుతి



కాళేశ్వరం హరితహోటల్‌లో..



మహదేవపూర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ రామచంద్రరావు



కొత్తపల్లిగోరిలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వీరభద్రం



మొగుళ్లపల్లి: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ సుమన్



మొగుళ్లపల్లి: పోలీస్ స్టేషన్‌లో..



మొగుళ్లపల్లి: జెండా ఎగురవేస్తున్న డాక్టర్ నాగరాణి



గణపురం: జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై అశోక్



కాటారం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



మొగుళ్లపల్లి: మోడల్‌స్కూల్‌లో..

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



రాంపూర్‌లో పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర, కార్పొరేషన్ చైర్మన్, కలెక్టర్



కాటారం: లబ్ధిదారులకు మంజూరు పత్రం అందజేస్తున్న సబ్ కలెక్టర్, అధికారులు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి అర్బన్: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు ప్రభుత్వ పథకాలను ఆదివారం భూపాలపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చని ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశాల్లో మండల ప్రత్యేక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, తహశీల్దార్లు శ్రీనివాసులు, సత్యనారాయణస్వామి, ఎంపీడీవోలు ఇక్బాల్ హుస్సేన్, భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

గణపురం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండలం బుర్రకాయలగూడెం గ్రామంలో ప్రజాపాలన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం కలెక్టర్ రాహుల్‌శర్మ, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతె ప్రకాశ్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి మరో నాలుగు పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కాటారం: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ అన్నారు. కాటారం మండలం ధన్వాడలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పథకాలను ప్రారంభించి ఆయా పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, మండల ప్రత్యేకాధికారి డీఆర్‌డీఓ నరేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీఓ వీరస్వామి, ఆర్ఐ వెంకన్న, ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు ఉమాదేవి, షగీర్‌ఖాన్, బీరెల్లి కరుణాకర్ పాల్గొన్నారు.

మల్హర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ అశోకుమార్ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా మండలంలో నాచారం గ్రామంలో ఆదివారం నాలుగు సంక్షేమ పథకాలైన రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అవినాష్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్యామ్‌సుందర్, ఏఓ శ్రీజ, పీఏసీఎస్ చైర్మన్ మెండయ్య పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం ఎలికేశ్వరం లోని నాలుగు పథకాల లబ్ధిదారులకు అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మి ఆర్డర్ కాపీలను పంపిణీ చేశారు. అనంతరం చిన్న కాళేశ్వరం నిర్వాసితులు అడిషనల్ కలెక్టర్‌ను అడుగగా డిటీ కృష్ణ పరిహారం అందజేసిన తరవాతనే పనులు ప్రారంభిస్తామని తెలుపారు. పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, డిఎల్‌పీఓ వీరబ్రహ్మయ్య, ఉపాధిహామి ఏపీఓ రమేష్‌లు పాల్గొన్నారు.

రేగొండ: ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని లింగాల, కొత్తపల్లిగోరి మండలంలోని రామగుండాలపల్లి గ్రామంలో సంక్షేమ పథకాలను కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి సునీల్‌కుమార్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి వాసుదేవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రావ పాల్గొన్నారు.

టేకుమట్ల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు నియామక పత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డుల కోసం 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శైలజ, తహసీల్దార్ విజయలక్ష్మీ, ఎంపీడీఓ అనిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, రవి పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అందజేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల లబ్ధికోసం ఎప్పుడైనా అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మండల ప్రత్యేక అధికారి సునీత, తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ హుస్సేన్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీదేవి, వైస్ చైర్మన్ ఎండి రఫీ,పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, నాయకులు తక్కళ్లపెల్లి రాజు, ఎర్రబెల్లి పున్నంచందర్‌రావు రాము ఉన్నారు.

పలిమెల: అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల స్పెషల్ ఆఫీసర్ విజయకుమార్ అన్నారు. ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పంకెన గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా పథకాల్లో లబ్ధిదారులకు మంజూరైన మంజూరు పత్రాలను అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ అనిల్, ఎంపీఓ ప్రకాశ్‌రెడ్డి, ఏపీఓటీ సునీత, ఏఈఓ శరత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



కాళేశ్వరం: మంజూరు పత్రాలు అందజేస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



పలిమెల: మంజూరు పత్రాలతో లబ్ధిదారులు

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవించాలి



ములుగు రూరల్: దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు అందిస్తున్న మంత్రి సీతక్క



ఏటూరునాగారం: జూకీ మిషన్‌ను అందజేస్తున్న మంత్రి సీతక్క

- మంత్రి సీతక్క

ములుగు రూరల్: సమాజంలో దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని బండారుపల్లి గిరిజన భవన్‌లో దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం నింపేందుకు జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సహాయ ఉపకరణాలను అందించామని అన్నారు. వైకల్యం ఉన్నవారిని సమాజంలో ఆత్మగౌరవంగా జీవించేలా చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. జిల్లాలో అర్హులైన 467 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి రూ.63 లక్షల విలువ గల పరికరాలను అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా సంక్షేమ అధికారి శిరిష, అలింకో సంస్థ ప్రతినిధి శివసాయి, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, డీఎస్పీ రవిందర్, దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పెద్దబోయిన శ్రీనివాస్, పూజారి మాణిక్యం పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

ఏటూరునాగారం: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా ములుగులో ఐటీడీఏ ద్వారా పలువురు గిరిజన మహిళలకు స్వయం ఉపాధి కోసం శమంతకమణికి జూట్ బ్యాగ్ తయారు చేయుటకు జూకీ మిషను అందజేశారు. అలాగే మహబూబాబాద్ జిల్లా కొత్తగూడా లో ఉన్నటువంటి మోడల్ స్పోర్ట్స్ స్కూల్లోని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేశారు. వాయిస్ ఫోర్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఐటీడీఏ ఏటూరునాగారం ఆరు జిల్లాల్లో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో 7, 8వ తరగతిలో చదువుతున్నటువంటి విద్యార్థులకు కమ్యూనికేషన్, ఆరోగ్యం, వ్యక్తిగత పరిచయాలు గురించి తరగతులు నిర్వహించుకునేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఒప్పంద పత్రాలను మంత్రి నిర్వాహకులకు అందజేశారు. ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఇద్దరికీ చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా, ఎస్ఓ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం..

- బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్



మాట్లాడుతున్న రవిగౌడ్

టేకుమట్ల: కాంగ్రెస్ నాయకులు, బీఆర్‌ఎస్‌పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఏమి చేసిందాని ఆరోపించిన కాంగ్రెస్ నాయకులకు రైతు బీమా, రైతు బంధు, కళ్యాణలక్ష్మి, తదితర పథకాలు కలిపించలేదా అని మండిపడ్డారు. గతంలో ఇసుక అక్రమ రవాణాకు పూర్తిగా అడ్డు కట్ట వేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కానీ నేడు యథేచ్ఛగా మోరం, ఇసుక అక్రమ రవాణా పట్టపగలే కొనసాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొడ్డు సదానందం, ఆది రఘు ఉన్నారు.